# 22

## సంఘము :

# దాని రాత్రి భోజనం

### అది ఎందుకు అలా పిలువబడింది

1. **అది రాత్రి భోజనమని ఎందుకు పిలువబడింది (1 కొరింథీ. 11:20, 23)?**
2. **అది ఎవరి రాత్రి భోజనం (1 కొరింథీ. 11:20)?**
3. **అది పౌలుచే ఏమని పిలువబడింది (1 కొరింథీ. 10:21)?**
4. **అది "పాలుపుచ్చుకొనుట" అని ఎందుకు పిలువబడింది (1 కొరింథీ. 10:16)?**
5. **లూకా దానిని ఏమని పిలిచాడు (అపొ. 20:7)?**
   - ఎ. దాన్ని "యూఖరిస్ట్" అని ఎందుకు పిలువకూడదు (2 తిమోతి 1:13)?
   - బి. దాన్ని "శాక్రమెంట్" సంస్కారమని ఎందుకు పిలువకూడదు (తీతు 2:1, 7, 8)?

### అది ఎందుకు దైవికమైన నియామకమై ఉంది

1. **దాన్ని ఎవరు నియమించారు (మత్తయి 26:26–29)?**
2. **దాన్ని గూర్చిన ఉపదేశము పౌలు ఎవరివలన పొందాడు (1 కొరింథీ. 11:23)?**
3. **దాన్ని ఎక్కడ ఆచరించాలి (లూకా 22:29, 30; 1 కొరింథీ. 11:18, 22)?**

### దాని మూల పదార్థాలు

1. **రాత్రి భోజనాన్ని ఏర్పరచినప్పుడు ప్రభువు దీవించినదేమి (మత్తయి 26:26; మార్కు 14:22)?**
   - ఎ. రొట్టెను "ఆశీర్వదించడంలో" ఆయన చేసినదేమి (లూకా 22:19; 1 కొరింథీ. 11:23, 24)?
   - బి. అది ఏ రకమైన రొట్టెయై ఉన్నది (1 కొరింథీ. 5:8)?
   - సి. పౌలు దానిని ఏమని పిలిచాడు (1 కొరింథీ. 11:24)? అది దేనికి గురుతైయుంది?
2. **మరొక మూల పదార్థాన్ని ప్రభువు ఏ మాటలతో ముందుపెట్టాడు (మత్తయి 26:27, 29)?**
   - ఎ. "ద్రాక్షారసపు" "పాత్ర" ఏమైయుంది (మత్తయి 26:28)? అది ఎవరి "పాత్ర" (1 కొరింథీ. 10:21)?
   - బి. గనుక, అది దేనికి గురుతైయుంది (1 కొరింథీ. 11:25)?

(1) కథోలిక్ పూజారి రొట్టెను దీవించినప్పుడు, అది ఏమౌతుందని చెప్పుకుంటాడు?

(2) అతడు పాత్రను దీవించినప్పుడు, అది ఏమౌతుందని కూడా చెప్పుకుంటాడు?

## దానిని ఎప్పుడు ఆచరించాలి

1. **పౌలు యొక్క సాధారణమైన ప్రతిపాదనను తెలుపుము (1 కొరింథీ. 11:26).**
2. **దాన్ని ఆచరించడంలో తొలి సంఘము పాటించిన క్రమమేమి (అపో. 2:42)?**
3. **ఆది క్రైస్తవులు రొట్టె విరుచుటకు ఎప్పుడు కూడేవారు (అపో. 20:7)?**
4. **హెబ్రీయులలోని క్రైస్తవులు ఎలా హెచ్చరింపబడ్డారు (హెబ్రీ. 10:24, 25)?**
   - ఎ. "వారంలో ప్రతి మొదటి దినము" అని చెప్పవలసిన అవసరం ఉందా? "ప్రతి సబ్బాతు దినము" ఆచరించుమని ధర్మశాస్త్రం అన్నదా (నిర్గమ. 20:8)?
   - బి. జ్ఞాపకార్థమైన ఏ ఏర్పాటును ఆచరించడానికి నిశ్చయమైన సమయాన్ని నియమించలేదు?
   - సి. నెలసరి, మూడు నెలలకొకసారి, సంవత్సరానికి ఒకసారి ఆచరించడానికి అధికారం ఎక్కడనుండి వచ్చింది?

## పాల్గొనవలసినవారెవరు

1. **రాత్రి భోజనం ఏర్పరచినప్పుడు, అందులో పాల్గొన్నదెవరు (మత్తయి 26:27)?**
2. **ఆది సంఘంలో ఎంతమంది సభ్యులు అందులో పాల్గొన్నారు (అపో. 2:41, 42)?**
3. **ప్రతి వ్యక్తి చేయవలసిందేమి (1 కొరింథీ. 11:28)?**
4. **ఒక్క శరీరంగా ఎందరు ప్రాతినిధ్యం యివ్వబడ్డారు (1 కొరింథీ. 10:17; 12:20)?**
   - ఎ. ("క్లోస్డ్ కమ్యూనియన్") పాల్గొనేవారే అక్కడ ఉండాలనేదానికి లేఖనాధారమేమి? ("ఓపెన్ కమ్యూనియన్") ఎవరైనా పాల్గొనవచ్చుననేదానికి లేఖనాధారమేమి?
   - బి. పాల్గొనడం ఎంతవరకు "తెరువబడి," ఎంతవరకు "మూయబడి" ఉండాలి (1 కొరింథీ. 10:17; 12:20)?

## ఎలా, ఎందుకు దాన్ని ఆచరించాలి

1. **రొట్టె పంచబడక ముందు ప్రభువైన యేసు ఏమి చేశాడు (మత్తయి 26:26)? "దాన్ని ఆశీర్వదించుటలో" ఆయన చేసినదేమి (లూకా 22:19)? పాత్రను శిష్యులకు యివ్వక ముందు ఆయన ఏమి చేశాడు (మత్తయి 26:27)?**
2. **ఎవరి జ్ఞాపకార్థం ప్రతి ఒక్కరు దాన్ని తిని, త్రాగాలి (1 కొరింథీ. 11:24, 25)?**
3. **పాల్గొనడంలో, ఒకడు ఎవరితో పాలుపొందుతాడు (1 కొరింథీ. 10:16)?**

**4. ఈ ఏర్పాటును ఆచరించడంవలన ఏమి ప్రకటింపబడుతుంది (1 కొరింథీ. 11:26)?**

**5. ఈ రాత్రి భోజనంలో పాల్గొనక ముందు ప్రతి ఒక్కరు ఏమి చేయాలి (1 కొరింథీ. 11:28)?**

**6. ప్రతి ఒక్కరు ప్రభువుతో ఎలా పాలుపొందాలి (1 కొరింథీ. 11:27)?**

ఎ. రాత్రి భోజనాన్ని ఆచరించడంలో ఏ పవిత్రత కనుపరచాలి?

బి. రాత్రి భోజనమందు పాలుపొందడంలో, చెవులు, కన్నులు, చేతులు, నోరు, శరీరము, గ్రహణ శక్తి, మనస్సాక్షి ఎలా పని కలిగియున్నాయో చూపుము.